క్లుప్తంగా

ఎమ్మెల్యే కైలేకు ఎంపీపీల అభినందన



పామర్రు: రాష్ట్ర శాసన సభ హామీల కమిటీ చైర్మన్‌గా నియమితులైన పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను శుక్రవారం పామర్రులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురునాయకులు అభినందించారు. పామర్రు శాసన సభ్యులుగా ఉంటూ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులుగా, తర్వాత శాసనసభ హామీల కమిటీ చైర్మన్‌గా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి తన దైన శైలిలో కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను పామర్రు, పెదపారుపూడి ఎంపీపీలు దాసరి అశోక్‌కుమార్, గోగం సురేష్, పెదపారుపూడి మండల సచివాలయ కన్వీనర్ జాజుల చిన్నారి తదితరులు అభినందించారు.

రోడ్డు అభివృద్ధి పనులు ముమ్మరం



మొవ్వ: స్థానిక కోర్టు నుంచి యద్దనపూడి పరిధిలోని కొత్త కాలువ డ్రాపు వరకు గోతుల మయంగా మారిన ఆర్ అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా జరుగుతున్నాయి. పెడసనగంటిపాలెం, పెదపూడి, కూచిపూడి గ్రామాల మీదగా వెళ్లే ఈ రహదారి (సుమారు 5 కి.మీ) తాత్కాలిక అభివృద్ధి పనులకు సుమారు రూ.40 లక్షలు అవసరం కాగా కలెక్టర్ రూ.23 లక్షలు మెయింటెనెన్స్ నిధులు కేటాయించారు. మిగిలిన నిధులకు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అందిచటానికి ముందుకు రావటంతో రోడ్డు పనులు జరుగుతున్నాయి.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయండి

గుడివాడ టౌన్(నందివాడ): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు నూతనంగా ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్రా' ఆటలను జయప్రదం చేయాలని నందివాడ తహసీల్దార్ వి.భవన్నారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం, వెలుగు, సీసీ మేనేజర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 17 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, ఇతర సంప్రదాయ ఆటలు, పరుగు పందెం పోటీలు ఉంటాయన్నారు. తొలుత మండలస్థాయి, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగల వారిని గుర్తించి పేర్లు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీఆర్ఏల నిరసన దీక్ష విరమణ



పామర్రు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఆర్యేలు రెండురోజులుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన దీక్ష శుక్రవారం విరమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్యేలకు పే స్కేల్ అమలు చేయాలని నామినీలుగా పని చేస్తున్న వారందరినీ వీఆర్యేలుగా నియమించాలన్నారు. అర్హులైన వీఆర్వోలుగా, అటెండర్లుగా, వాచ్‌మెన్‌లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన దీక్ష చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో వీఆర్యేలు ప్రభాకరరావు, ఖయ్యూం, దుర్గాప్రసాద్, రమేష్, ఆదిశేషు,గోపి, సురేష్, పద్మజ, బిందు, రాములమ్మ, బాయమ్మ, శ్రీరాములు, సీఐటీయూ నాయకులు ఒ. గంగాధర ప్రసాద్, ముళ్లపూడి విల్సన్ పాల్గొన్నారు.

స్కూల్స్‌కు చేరిన సెమిస్టర్-2 పుస్తకాలు



మండవల్లి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండవల్లి మండల స్టాక్ పాయింట్ నుంచి ప్రతి స్కూల్‌కీ సెమిస్టర్-2 టెస్ట్ బుక్స్‌ను శుక్రవారం అందజేశారు. ఎండీయూ వాహనం ద్వారా సరఫరా చేశామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారి డి.రామారావు, సమగ్రశిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



కైకలూరులో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కైకలూరు: ప్రతి ఇంటి వద్దకు ఒక్క రూపాయి లంచం లేకుండా పథకాలు, ప్రభుత్వ సేవలు అందుతోన్నాయని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్ అన్నారు. నియోజకవర్గంలో కైకలూరు మండలం కైకలూరు-4 సచివాలయం, కలిదిండి మండలం చిన తాడినాడ సచివాలయల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మాట్లాడారు. దేశ చరిత్రలో జగనన్న సురక్ష వంటి కార్యక్రమం జరగలేదన్నారు. ఇంటి వద్దకే 11 రకాల ధ్రువపత్రాలను అధికారులు అందిస్తున్నారని చెప్పారు. ఆయా సచివాలయాల వద్ద మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, సర్పంచ్‌లు దానం మేరీ నవ రత్నకుమారి, గండికోట ఏసుబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు గంటా సంధ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, వైస్ చైర్మన్లు కొండరాజు, పాము రవి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు భట్రాజు శివాజీ, తిరుమాని రమేష్, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోట్రూ ఏసుబాబు, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, కనకదుర్గారాణి, రాచూరి రాధా, ఆగస్తే ఆదివిష్ణు, నాయకులు చేబోయిన వీర్రాజు, జాన్ విక్టర్, చిన్నాబ్బాయిరాజు, మంగినేని రామకృష్ణ, మూడెడ్ల శశికళ, బొబ్బిలి రత్తయ్య నాయుడు, తహసీల్దారు వంశీ, డెప్యూటీ తహసీల్దారు ఇబ్రహీం, ఎంపీడీవో రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

తాడినాడలో జగనన్న సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రూ.5.55 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లును ప్రారంభించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, సర్పంచ్ గండికోట ఏసుబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం

ముదినేపల్లి రూరల్ : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి మండలం పెయ్యేరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అర్హులందరికీ దక్కాలనే ధ్యేయంతో జగనన్న సురక్ష అమలు చేస్తున్నట్టు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ ఇలాంటి కార్యక్రమాలు అమలు చేయలేదన్నారు. సభలో 11 రకాల సేవలకు సంబంధించిన 600కు పైగా సర్టిఫికేట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ అల్లు సుశీల, ఎంపీటీసీ సభ్యుడు కోటే ప్రవీణ్, ఉపసర్పంచ్ దివి సతీష్, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నేతలు జాస్తి రాజేంద్రప్రసాద్, అల్లాభక్షు, బొర్రా శేషుబాబు, గోరిముచ్చు శామియేలు, గంటా కోటేశ్వరరావు, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, తహసీల్దార్ కె.శ్రీనివాస్, పలుశాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



పెయ్యేరులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

ఎలకుర్రు(పామర్రు): సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్నసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పామర్రు జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎలకుర్రు గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు వర్తింపులో జాప్యం జరిగి ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా 1700 మందికి పలు రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ పి.రత్నకుమారి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల ఆర్బీకే కన్వీనర్ ఆరుమళ్ల శ్రీనాధ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు పానే శివ మస్తాన్‌రావు, నూకల గోపాలం, గొంతుపులి రామలింగేశ్వరరావు, నాయకులు నాగరాజు, కొండలరావు, ఎంపీడీవో వై.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో

తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల పరిషత్ అధ్యక్షురాలు ఈడ్పుగంటి రాజామణి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, ఎంపీటీసీ సభ్యులు అనూరాధ, పార్టీసీనియర్ నాయకులు దేవరపల్లి చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

799 మందికి సర్టిఫికెట్లు..

నిడుమోలు(మొవ్వ): జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే 11 రకాల సేవలు అందిస్తున్నామని మండల వైఎస్ ఎంపీపీ దొక్కు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలోని సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొమరగిరి అంజిలి, ప్రత్యేక అధికారి విజవవర్ధనరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి. సుధాప్రవీణ్, ఈవోపీఆర్‌డీ సీతారామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు జహీరా బేగం, గొరిపర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 799 మందికి సర్టిఫికెట్లు సిద్ధం చేయగా కొందరికి పంపిణీ చేశారు.



ఎలకుర్రులో ధ్రువీకరణపత్రాలను అందజేస్తున్న జెడ్పీటీసీ స్వరూపరాణి, ఎంపీపీ అశోక్‌కుమార్



నిడుమోలులో ధ్రువీకరణపత్రాలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు

గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం స్థానిక 13వ వార్డు బాపూజీ నగర్ సచివాలయంలో జరిగింది. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 1133 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి గత నాలుగేళ్ల పాలనలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు అన్ని అర్హులైన వారికి ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రాంబాబు, కన్వీనర్‌లు కృష్ణమోహన్, దుడ్డు చిన్నా, కె.పింకి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 22,305 ధ్రువీకరణ పత్రాల పంపిణీ

ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గం నాలుగు మండలాల్లో గురువారం నాటికి 22,305 వివిధ రకాల ధ్రువీకరణపత్రాలను పంపిణీ చేశామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి స్థానిక ఏఎంసీ కల్యాణ మండపంలో శుక్రవారం మాట్లాడారు. ఒక్క రూపాయి కూడా లబ్ధిదారుడి నుంచి తీసుకోకుండా 16 రోజుల్లోనే ఈ ఘనత సాధించామన్నారు. నెల చివరి నాటికి రికార్డు స్థాయిలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. కైకలూరు - ఏలూరు రోడ్‌లో వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో 130 ఎకరాలను పేదల ఇంటి నిర్మాణాల కోసం కొనుగోలు చేశామని చెప్పారు. రికార్డు స్థాయిలో 3,000 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశామన్నారు. సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు.



కైకలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ దేశ స్థాయిలో మంచి పేరు సాధించిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కుల, ఆదాయ, రేషన్ కార్డుల కోసం మండల కేంద్రాలకు తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు గ్రామ సచివాలయంలోనే అన్ని సేవలు లభిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే తెచ్చిన కీర్తి సీఎం జగన్‌కు దక్కుతోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

రేపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పామర్రు: పద్మశ్రీ ఘంటసాల, డాక్టర్ ఎన్‌టీఆర్ స్మారక సంగీత కళాపీఠం కమిటీ ఈనెల 23న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వివరాలను కళాపీఠం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాటూరి వెంకట మురళీ కృష్ణ, కోటి పాండు రంగారావులు శుక్రవారం తెలిపారు. ఆ రోజు స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో సాయంత్రం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. కళాపీఠం సభ్యులు పాల్గొనాలని కోరారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

మండవల్లి: వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని లబ్ధిదారులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు సక్రమంగా ఇంటింటికీ చేరటానికి వలంటీర్లే ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. వృద్ధులు, వితంతువులను ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారుజామునే వలంటీర్లు నిద్రలేపి పింఛన్ సొమ్ము రూ.2750 అందిస్తున్నారని చెబుతున్నారు. అమ్మఒడి పథకం విద్యార్థులు తల్లిదండ్రులకు ఎంతో ఆసరా కలిగిస్తోందంటున్నారు. చేయూత పథకం ద్వారా ప్రభుత్వం అందజేసే సొమ్ము బీసీలకు, కాపునేస్తం పథకం కాపులకు ఎంతో చేయూతనిచ్చి కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.

పిల్లలకు ఉజ్వల భవిష్యత్



నాపేరు చిగురుపాటి ప్రశాంతి. అమ్మ ఒడి పథకంతో మా పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఏర్పడతుంది. మా వలంటీర్ శ్రీరామదుర్గ వల్ల అమ్మ ఒడి పథకం వివరాలు తెలిశాయి. నాకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మా అమ్మాయి ఇంటర్ చదువుతోంది. తనకు అమ్మఒడి పథకం వస్తోంది. కుమారుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మాది పేద కుటుంబం. కూలిపనులు చేసుకుని కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం.

రుణమాఫీ, అమ్మఒడి వస్తున్నాయి



నా పేరు అలుగుల దివ్య. భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. మా వలంటీర్ ఆర్.సుభాషిణి వల్ల అమ్మ ఒడి పథకం గురించి తెలిసింది. కుమారుల్లో ఒకరు ఇంటర్మీడియెట్, ఇంకొకరు తొమ్మిదో తరగతి చదువుతున్నారు. మాకు అమ్మఒడి పథకం అమలవుతోంది. దీంతో మా కుమారుల చదువుకు ఆటంకం లేకుండా సాగుతోంది. డ్వాక్రా రుణమాఫీ కూడా అయ్యింది.

అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరిక



నాగేంద్రబాబుతో ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్ : ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలకు ప్రజల్లో వస్తోన్న ఆదరణను చూసి అనేకమంది వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి మండలం పెదపాలపర్రుకు చెందిన టీడీపీ నేత పానుగుపాటి నాగేంద్రబాబు తన అనుచరలతో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా పలు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్టు చెప్పారు. మండలంలో పార్టీ పటిష్టతకు నాగేంద్రబాబు కృషి చేయాలని సూచించి, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గంటా కోటేశ్వరరావు, మెరుగుమాల వెంకటేశ్వరరావు, కాటూరి సోమరాజు, వెన్న పరమానందం పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సభ్యులు

మండవల్లి: ప్రజలకు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన ఉండాలని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కర రావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు అన్నారు. మండవల్లి మండలం గన్నవరంలో కమ్యూనిటీ హాల్ వద్ద శుక్రవారం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక మండవల్లి శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల శిక్షణ ఉంటుందన్నారు.

సైనిక్ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ

గుడివాడ టౌన్: స్థానిక ఏఎన్నార్ కళాశాలకు చెందిన ముగ్గురు ఎన్‌సీసీ క్యాడెట్‌లు తల్ సైనిక్ క్యాంప్ (టీఎస్‌సీ)కు హాజరైనట్లు ఏఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు పెద్దాపురం మహారాణి కళాశాలలో 19వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాంపులో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరుగు పోటీలు, రైఫిల్ షూటింగ్, లాంగ్‌జంప్, హైజంప్ వంటి వాటిలో ప్రావీణ్యం గల క్యాడెట్‌లను ఎంపిక చేసి ఈ క్యాంపునకు పంపామన్నారు. ఇక్కడ నైపుణ్యం ప్రదర్శించిన వారికి భవిష్యత్‌లో సైన్యంలో చేరే అవకాశాలు ఉంటాయన్నారు. సీహెచ్ సునీత్‌బాబు, సీహెచ్ ఎన్‌వీ.పవన్ కుమార్, కె.నందీశ్వర్ ఈ క్యాంపునకు హాజరుకాగా వీరిలో సీహెచ్ సునీత్‌బాబు ఇంటర్‌గ్రూప్ కాంపిటేషన్ (ఐజీసీ)కు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. సునీత్‌బాబు భవిష్యత్‌లో నిర్వహించే జాతీయస్థాయి క్యాంపునకు అర్హత సాధించారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 400 మంది క్యాడెట్‌లు హాజరుకాగా తమ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అని ప్రిన్సిపాల్ తెలిపారు.

నవ రత్నాలతో పేదల అభ్యున్నతి

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- అప్పికట్లలో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

అప్పికట్ల(పెదపారుపూడి): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు పేదల అభ్యున్నతికి దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని అప్పికట్ల గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎస్సీ కాలనీలో రోడ్ల వెంబడి డ్రెయినేజీ పనులు చేయకపోవటంతో మురుగునీరుతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లాగా వెంటనే పంచాయతీ సిబ్బంది పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నంత కాలం రాష్ట్రాభివృద్ధికి ఢోకా లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్న అందించిన పథకాలు ప్రజలకు వివరించే సమయంలో లబ్ధిదారులు మోములో ఎంతో సంతోషం కనిపిస్తోందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు అధికారం కోసం వైఎస్సార్ సీపీ పార్టీపై అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తనకు ఒక్క ఫోన్ చేస్తే చాలు స్పందించి సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి. నాగభూషణం, జెడ్పీటీసీ మాజీ సభ్యులు మూల్పూరి హరీష, పామర్రు మార్కెట్ యార్డు డైరక్టర్ చేబ్రోలు సుజాత, పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, గ్రామాల సర్పంచ్‌లు వెల్లంకి సరళాదేవి, నీలపాల పేరేసు, గోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ గ్రామ కన్వీనర్ పట్టాభి, వైఎస్సార్ సీపీ నేతలు ఆల రమేష్, కుమ్మరి రాజేష్, పంచాయతీ కార్యదర్శి సగుర్తి నరేష్, వీఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలి

- గుడివాడ ఆర్డీఓ పద్మావతి
- ఓటర్ల జాబితా రివిజన్ పరిశీలన



ఓటర్ల వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ పద్మావతి, కమిషనర్

గుడివాడ టౌన్: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఒక వజ్రాయుధం వంటిదని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. స్థానిక 33వ వార్డు టైలరింగ్ స్ట్రీట్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకూడదనే సంకల్పంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా సూచించిందన్నారు. 72వ గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 230 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నదీ లేనిదీ పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా 18 ఏళ్లు నిండి ఓటు లేని వారికి పేరు నమోదు చెయ్యడం, ఓటరు మృతి చెందిన ఎడల ఓటరు జాబితా నుండి వారి పేరు తొలగించడం, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి వారి పేర్లు తొలగించే కార్యక్రమం చేపడతారన్నారు. ప్రతి ఒక్కరూ బీఎల్‌ఓలకు సహకరించి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అప్రమత్తంగా ఉండాలి

ఎంపీపీ గద్దే పుష్పరాణి

గుడివాడరూరల్: వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అన్ని శాఖల అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని సమావేశంలో వివరించారు. చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గుడివాడ మండలాభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా వర్షపు నీరు డ్రెయినేజీల ద్వారా బయటకు పోయేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మండలాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికరామును కోరగా సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు మంజూరవుతాయన్నారు. ఎంపీడీవో అనగాని వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, వైస్ ఎంపీపీలు భట్టు నాగమల్లేశ్వరి, గుంజా వంశీదర్, విద్యుత్‌శాఖ మండల ఏఈ ఎస్.సురేష్, పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహనరావు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గద్దే పుష్పరాణి, పక్కన జెడ్పీటీసీ రామకృష్ణ

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జువ్వనపూడి(పెదపారుపూడి): మండలంలోని జువ్వనపూడి గ్రామంలో శనివారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరకావాలని ఆయన కోరారు.